


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

బుధవారం 2 జూలై 2025 పేజీలు : 10


# తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష




నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీసీ హాల్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో వరదల ప్రవాహం, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు,నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, కొత్త రేషన్ కార్డుల జారీ పై సమీక్ష జరిపారు. ప్రస్తుతం సీజన్ లో వరదల ప్రవాహ సమాచారంపై అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వరద నివారణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కృష్ణా నదీ తీర ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యల గురించి మక్తల్,మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్ల కు తగు సలహాలు,సూచనలు ఇచ్చారు.జిల్లాలోని నదుల ప్రవాహం మొదటి దశ ఎంత, ప్రమాద స్థాయి ఎంత అనే పూర్తి వివరాలను ఆయా మండలాల తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించండి




ఆపరేషన్ ముస్కాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జులై మాసంలో నిర్వహించే ప్రత్యేక ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. ఆపరేషన్ ముస్కాన్-11ను నాగర్ కర్నూల్ జిల్లాలో విజయవంతం చేయాలని, బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని...

# చిరుత సంచారంతో కలకలం!



జిల్లాకేంద్రం పరిధిలోని వీరన్నపేట హెచ్ఎన్ ఫంక్షన్ హాలు సమీపంలోని గుట్టలో బండరాయిపై చిరుత సంచరిస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. సోమవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో గుట్ట మీద ఉన్న బండరాయిపై సంచరిస్తున్న వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడం, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ మహ్మద్ కమాలుద్దీన్ పర్యవేక్షణలో 8 మంది ఫారెస్టు అధికారులు, సిబ్బంది బృందం చిరుత తిరిగిన, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చిరుత సంచారం ఆనవాళ్లు కనిపించలేదు. మూడు రోజుల క్రితం చిన్నదర్పల్లి అటవీ ప్రాంతానికి సమీపంలో పంట పొలాల వద్ద రాత్రి వేళలో ఆవుదూడపై దాడి చేసినట్లు గ్రామ రైతులు పేర్కొంటున్నారు. ఈ ఘటనతో చిరుతలు సంచరిస్తున్న విషయానికి బలం చేకూరుతోంది.

మహబూబ్‌నగర్

# సమాజంలో వైద్యుల పాత్ర కీలకం

-సూపరింటెండెంట్ డాక్టర్.రఘు

-ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

నగర్ కర్నూల్ : జులై 01

**ప్రజా జ్యోతి** సమాజంలో వైద్య రంగంలో పనిచేస్తున్న వైద్యుల పాత్ర ఎంతో కీలకమైనదన కరోనా,ప్రసవాలు, ఆక్సిడెంట్,ఇతర ఆరోగ్య క్లిష్ట పరిస్థితులలో రోగులకు అందించిన వైద్య సేవలు వారి సహకారం అవిశ్రాంత కృషి మరువలేనిదని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు అన్నారు. మంగళవారం లైన్స్ క్లబ్ ఆఫ్మరియు క్లాస్ మెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వైద్యులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.డాక్టర్ బిధాన్ చంద్రారాయ్ ఆరోగ్య రంగానికి చేసిన సేవలకు నివాళులర్పించేందుకు జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని 1991 మొదటిసారిగా జరుపుకున్నారని అన్నారు. ప్రభుత్వ సాధన ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, రెసిడెంట్ మెడికల్ అధికారులు, ఇతర వైద్యులను శాలువాలతో సన్మానించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో




లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, క్లాస్ మెంట్ క్లబ్ అధ్యక్షులు పోల శ్రీనివాస్,సత్య సాయి సేవ కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, ప్రొఫెసర్లు సుప్రియ, డాక్టర్ సూర్యనారాయణతో పాటు డాక్టర్లు రవిశంకర్ నాయక్, అజీమ్, ప్రశాంత్, రాజేష్ గౌడ్,కోటేశ్వర్, వీణ, మోనా, భరద్వాజ్, రాజు, అంబుజా,సురేశ్,శంకర్,జయశ్రీ,సత్య శ్రీ, శైలజ, రవి కిరణ్,లైన్స్ క్లబ్ సభ్యులు విశ్వప్రసాద్, ప్రేమ్ కుమార్, చిగుళ్లపల్లి రమణ,బాలకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది టి.యాదగిరి పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ లో విధులు నిర్వహణ సంక్లిష్టం

: కలెక్టర్ విజయేందిర బోయి

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం

– ఘనంగా ఏ ఓ శంకర్ పదవి విరమణ ఆత్మీయ సన్మానం మహబూబ్ నగర్ జూలై 1 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) పరిపాలన అధికారి శంకర్ కు మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో పదవీ విరమణ ఆత్మీయ సన్మానంకు హాజరైన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రిటైర్డ్ అదనపు కల్జెక్టర్ ఎస్.మోహన్ రావు, రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అధ్యక్షులు వి రవీందర్ రెడ్డి, కార్యదర్శి గౌతం కుమార్ టి.జి. ఓ, టి.ఎన్.జి.ఓ నాయకులు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ కలెక్టరేట్ పరిపాలన అధికారిగా శంకర్ కలెక్టరేట్ పరిపాలన పరంగా విధులు, ఇతర కార్యక్రమాల్లో చురుగ్గా పని చేశారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం ఒక చాలెంజింగ్ అని, అందులో రెవెన్యూ శాఖ లో విధులు నిర్వహణ సంక్లిష్టం అన్నారు. ప్రజలకు ముఖ్యంగా పేద ప్రజలకు



పారదర్శకంగా, జవాబుదారీ తనం తో సేవలు అందించాలని అన్నారు. ప్రతి రెవెన్యూ ఉద్యోగి ఫైళ్ల నిర్వహణ తో పాటు ఉద్యోగం లో కొత్త విషయాలు నేర్చుకోవాలని, రెవెన్యూ శాఖ ద్వారా మంచి సేవలు అందించి శాఖ కు మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు శంకర్ కు ఘనంగా సన్మానం చేశారు.

# వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే.

-మాతా శిశు కేంద్ర సూపరింటెండెంట్ సుమన్ రావు

సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు.

**జగిత్యాల** : వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదేనని,ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలంధిస్తున్నామని మాతా శిశు కేంద్ర జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుమన్ మోహన్ రావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ,ఆర్.ఎం.పి.,పి.ఎం.పి.శాఖ ల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న మాతా శిశు కేంద్ర,మెడికల్ కాలేజీ,ఐ.ఎం.ఎ.అసోసియేషన్ డాక్టర్లను సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి.రాష్ట్ర అధ్యక్షుడు రాజా గోపాల్ చారి లు ఘనంగా సన్మానించారు. మాతా శిశు సూపరెండేంట్ సుమన్ మోహన్ రావు, ఆర్.ఎం.వో.లు డాక్టర్లు గీతిక,శ్రీపతి,విజయా రెడ్డి,నరేష్, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్,ప్రొఫెసర్లు రఘు,ప్రవీణ్, అర్చన,శిల్ప, ప్రదీప్,స్రవంతి, సింధూజ, లను,ఐ.ఎం.ఏ.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.హేమంత్,ప్రధాన కార్యదర్శి ఎశ్రీనివాస్ రెడ్డి,సంతోష్ రెడ్డి,ట్రెజరర్ సుధీర్,దంత వైద్యుడు డాక్టర్ హరి విక్రమ్ లను పట్టు శాలువాలతో,విశిష్ట సేవా పురస్కారాల్తో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని,తెలంగాణను ఆరోగ్య తెలంగాణ మార్చుడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం హర్షణీయమన్నారు.మాతా శిశు కేంద్రం,ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాలల్లో, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ,ఐఎం.ఎ.ఆధ్వర్యంలో డాక్టర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు.జగిత్యాల జిల్లా మెడికల్. హబ్ గా మారడంతో జిల్లా ప్రజలకి ప్రభుత్వం తరపున ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్ సేవలు , 60 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందజేస్తున్నారని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి. అధ్యక్షుడు జి.రాజ్ గోపాల్ చారి,సీనియర్ సిటీజేన్స్ ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్తకార్యదర్శి దిండిగాల విఠల్, మాతా శిశు కేంద్ర,డాక్టర్లు,మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు,నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇండ్లు త్వరగా నిర్మాణం చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలి



**మహబూబ్ నగర్ జూలై 1 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారులు ఇండ్లు త్వరగా నిర్మాణం చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం మహమ్మదాబాద్ మండలం చిన్నాయిపల్లి గ్రామం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 140 ఇండ్లు మంజూరు కాగా, 96 మార్కౌట్ చేసినట్లు, 43 ఇండ్లు బేస్మెంట్ వరకు, 20 ఇండ్లు గోడల వరకు, 8 ఇండ్లు స్లాబ్ వరకు పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం చేసుకున్న లబ్ధిదారురాలు లక్ష్మీతో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మించారు అని కలెక్టర్ అడిగారు. 400 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్దిదారురాలు తెలిపారు. ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా? అని అడుగగా ఇప్పటివరకు నాలుగు లక్షల వచ్చాయని ఆమె కలెక్టర్ కు తెలిపారు ఇల్లు మొత్తం పూర్తి అయిన తర్వాత ఇంకో లక్ష రూ.లు వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఇల్లు మొత్తం పూర్తి కావడానికి ఎంత ఖర్చు అవుతుందని అని కలెక్టర్ అడుగగా .8 లక్షలు అవుతుందని లక్ష్మీ తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన లబ్ధిదారులు తొందరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఇంటి నిర్మాణంను అనుసరించి దశల వారీగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది అని లబ్ధిదారులకు తెలిపారు ఇంటి నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ఆన్లైన్ అప్ లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణం కు బిల్లుల చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్ ప్రకారం యూనిట్ కాస్ట్ లో గృహ నిర్మాణ శాఖ అధికారులు సూచించిన విధంగా ఇండ్లు నిర్మించుకోవాలని, ఎక్కువ ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. ఇసుక సరఫరా గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక త్వరగా సరఫరా చేయాలని లబ్దిదారులు కలెక్టర్ ను కోరారు. ఇసుక సరఫరా కు ట్రాక్టర్ కిరాయి, లేబర్ చార్జి లు తగ్గించుకోవాలని యజమానులకు సూచించారు. ఇందిరమ్మ లబ్దిదారులకు కావలసిన ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరు చేసిన లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ కమిటీ లు అవగాహన కలిగించాలని అన్నారు. తహశీల్దార్ కార్యాలయం ను తనిఖీ చేసిన కలెక్టర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చెదరి కార్యాలయంలో వచ్చిన ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం లోభూ సమస్యలు, ఆదాయ, కుల ధృవీకరణ, ఇతరత్రా సమస్యలపై కార్యాలయం లో ఇచ్చిన దరఖాస్తులు అధికారులు పరిశీలించి పరిష్కారం చేస్తారని, కార్యాలయం చుట్టూ తిరగవలసిన అవసరం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్, తహశీల్దార్ విద్యా సాగర్ రెడ్డి, ఎం.పి.డి. ఓ నరేందర్ రెడ్డి, మండల, గ్రామ అధికారులు ఉన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

:షి టీమ్ పోలీసులు




నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జులై01:నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు మద్దూరు మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి,ట్రాఫిక్ చట్టాలు,సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని,చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు.ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు,చెన్నయ్య, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగ వైకల్యం గల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి.

. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్..



దేవరకద్ర జూలై 1 ప్రజా జ్యోతి అంగవైకల్యం గల విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించాలని అలాగే ప్రతివారం ఫిజియోథెరపీ నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ కోరారు.దదేవరకద్ర మండలంలో విలీన విద్య వనరుల కేంద్రాన్ని (భవిత కేంద్రాన్ని) సందర్శించిన జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ సందర్శించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ అంగవైకల్యం గల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ప్రతివారం ఫిజియోథెరపీ నిర్వహించాలని ప్రభుత్వం అందించిన మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయనతోపాటు మండల విద్యాధికారి పీ బలరాం ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ సి ఎం ఓ బైకాని బాలు యాదవ్ జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల దేవరకద్ర కాంప్లెక్స్ హెచ్ఎం కె నాగేంద్రమ్మ కోయిల్ సాగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమేష్ ఐఆర్పి టీచర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# టోపోనమి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి, జూలై 01 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో టోపోనమి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వే ఆఫ్ ఇండియా నోడల్ అధికారి సురేష్ కుమార్ జిల్లాలోని మండల పరిషత్ స్టాటిస్టిక్స్ అధికారులు, సర్వేయర్లకు నోడల్ అధికారి టోపోనమి ఏ విధంగా చేయాలి, మండలంలోని పేర్లు, రెవెన్యూ గ్రామాల పేర్లు పలికేటప్పుడు ఏ విధంగా పలకాలనేది సర్వే ఆఫ్ ఇండియా ద్వారా టోపోనమి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వేలో భాగంగా నిర్ణిత ప్రొఫార్మలో పూరించాల్సిన అంశాలు ఏంటి అనే విషయాలను నోడల్ అధికారి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే చేయడం, ప్రొఫార్మలో పూరించాల్సిన అంశాలపై ఏ చిన్న అనుమానం ఉన్న నోడల్ అధికారి వద్ద నివృత్తి చేసుకోవాలని అనంతరం టోపోగ్రఫీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సర్వే ఆఫ్ ఇండియా ద్వారా చేపడుతున్న టోపోగ్రఫీ వనపర్తి జిల్లాకు సంబంధించిన నైసర్గిక స్వరూపం ఖచ్చితత్వంతో నమోదు జరిగేవిధంగా చూడాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. జిల్లా ప్రణాళిక సంఘం అధికారి భూపాల్ రెడ్డి, సర్వే ఆఫ్ ఇండియా నోడల్ అధికారి సురేష్ కుమార్, ఎ.డి సర్వే ల్యాండ్ రికార్డ్స్ బాలకృష్ణ, యం.ఎస్. ఒ లు, సర్వేయర్ లు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి ప్రతినిధి, జూలై 01 (ప్రజా జ్యోతి):** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల జులై 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని ఆయన తెలిపారు. అనుమతులు లేకుండ కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని అన్నారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్షకు అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

# పాఠశాలలో విద్యార్థులకు టై బెల్ట్ లు పంపిణీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి..



దేవరకద్ర జూలై 1 ప్రజా జ్యోతి మండల పరిధిలోని కోయిల్ సాగర్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, టై బెల్టు లు పంపిణీ చేశారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల కోయిల్ సాగర్ లో ఎల్ఎఫ్ఎల్ గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు కొట్టం రాజశేఖర్ రెడ్డి అల్లుడు ఆర్ వి ఎస్ హాస్పిటల్ డాక్టర్ చేతన సవితా హాస్పిటల్ డాక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి మరియు గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ గారి సహాయంతో 87 మంది ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయంగా టై బెల్టులు పంపిణీ చేశారు. వాటిని జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ శ్రీనివాస్ సీఎంఓ బాలు యాదవ్ మండల విద్యాధికారి పీ బలరాం వైఎస్ఆర్ కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్ పాఠశాల హెచ్ఎం మల్లిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ భారీ ర్యాలీ

**మద్దూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా .**




నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై01:ఆటో డ్రైవర్ సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ హామీ మేరకు 12వేలు అర్థిక భృతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారము రోజు భారీ ర్యాలీ నిర్వహించి మండల తహాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు.ధర్నా కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్ ,రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వలన ఆటో డ్రైవర్స్ తీవ్ర నష్టపోతున్నారని ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక భృతి అందివ్వాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల ఆటోల ద్వారా వచ్చే సంపాదన కుటుంబ పోషణకు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.పెరుగుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితిలో ఆటో డ్రైవర్స్ ఉన్నారని అన్నారు.ఆర్టిఓ అధికారుల ,పోలీసు అధికారుల వేధింపులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వేధింపులను ఆపాలని ఉన్నారు ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు .థర్డ్ పార్టీ ఫైనాన్సు ప్రభుత్వమే చెల్లించాలన్నారు.రోజు మొత్తంగా కష్టపడ్డ 500 నుండి 600 వరకు కూడా రావని ఆవేదన వ్యక్తం చేశారు ఇక ఆరోజు పోలీసుల కంట్లో పడి చలాన్ వేస్తే తీరని నష్టం ఏర్పడుతుందన్నారు.ఆర్టీఓ,పోలిస్ వేధింపులు ఆపాలని కోరారు.అంతకుముందు బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా రావులపల్లి రోడ్డు మీదుగా తాసిల్దార్ కార్యాలయం కు చేరుకున్నారు ఈ ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల నాయకులు గోపాల్ రాములు మద్దతు తెలిపి మాట్లాడారు సిఐటియు నాయకులు మహమ్మద్ అలీ,శ్రీనివాస్,డివైఎఫ్ఐ నాయకులు సాధు మద్దత్తుగా మాట్లాడారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని మద్దూరు తాసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్ గారికి అందజేశారు. ఈ ధర్నాలో ఆటో యూనియన్ నాయకులు మసాన్ కనకయ్య సూరి, బస్వరాజ్ , శివభాస్కర్, హన్మంతు, ఆరిఫ్ వ్యవసాయకార్మికసంఘం నాయకులు శివకుమార్, హన్మంతుతదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ల అనుమతి లేకుండా సభలు ర్యాలీలు నిర్వహించరాదు

**జిల్లాలో ఈనెల 30 వరకు పోలీస్ యాక్ట్ అమలు**




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూలై 1** పోలీస్ ల అనుమతి లేకుండా సభలు ర్యాలీలు నిర్వహించరాదని జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు 01-07-2025 నుండి 31-07-2025 వరకు జిల్లా అంతటా పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ ఆయుధములు అయిన కత్తులు చాకులు కర్రలు జెండా కర్రలు. దోడ్డుకర్రలు తుపాకులు ప్రేలుడు పదార్థములు నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు డీజే లు వంటివి ఈ సమయంలో నియమా నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఆమె తెలిపారు.

# అశ్రునయనాల మధ్య వెంకటరెడ్డి కు కన్నీటి వీడ్కోలు




**జడ్చర్ల జూలై 1 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ తాజా మాజీ సర్పంచ్ రాధిక భర్త బిఆర్ఎస్ నేత మన్నెం వెంకట్ రెడ్డి 47 హఠంమరణన్నీ తట్టుకోలేక మిడ్జిల్ గ్రామం గ్రామమే ఏడ్చింది ఏ పండుగ వచ్చినా పబ్బం వచ్చిన ఆపద వచ్చినా ప్రతి విషయంలో ముందుండి అందరికీ అండగా నిలబడే వెంకట్ రెడ్డి లేడనే విషయాన్ని జీర్ణించుకోలేక శోకసద్రంలో మునిగిపోయింది మిడ్జిల్ గ్రామం అశ్రునయనాల మధ్య వెంకట్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వివిధ పార్టీల నాయకులు వెంకట్ రెడ్డి భౌతిక కాయాన్ని నివాళులర్పి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామ ప్రజలతో పాటు ఉమ్మడి మండలం, జడ్చర్ల నుండి భారీ ఎత్తున తరలివచ్చి వెంకట్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్నారు కడచూపు చూసి వెంకట్ రెడ్డి కు కన్నీటితో వీడ్కోలు పలికారు గ్రామంలో ఏ పండుగ వచ్చినా ముందుండి అన్ని తానై నిర్వహించేవాడని అతి ముఖ్యంగా మొహరం పండుగ అంటేనే వెంకట్ రెడ్డి అనే విధంగా నిర్వహించేవాడని తన భార్య సర్పంచ్ గా ఉన్నప్పటికీ అన్నీ తానై గ్రామ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశాడని అందరితో కలివిడిగా ఉంటూ చేరగని చిరునవ్వుతో ఆత్మీయంగా పలకరిస్తూ ఉండే వెంకట్ రెడ్డి ఒక్కసారిగా అనారోగ్యానికి గురై హఠాన్మరణం పొందడం జీర్ణించుకోలేకపోతున్నామని గ్రామ ప్రజలు పార్టీ నేతలు తెలిపారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## నూతన కమిషనర్ ను

**సన్మానించిన కాంగ్రెస్ నాయకులు..**





**దేవరకద్ర జులై 1 ప్రజా జ్యోతి** దేవరకద్ర నూతన మున్సిపాలిటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నరేష్ బాబును మంగళవారము మండల కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తాము అధికారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని నాయకులు తెలిపారు. సన్మానం చేసిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇనాయత్, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక



**వనపర్తి టౌన్, జులై 01 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై కార్యాచరణ గురించి ఈ సమావేశంలో చర్చించుకున్నారు. అలాగే నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ జిల్లా అధ్యక్షులుగా పి భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.వినోద్ సాగర్, ఉపాధ్యక్షులుగా భాస్కర్, పవన్ కళ్యాణ్, వెంకటేష్, కోశాధికారిగా నరసింహ, రామకృష్ణ, సహాయ కార్యదర్శిలుగా వీ.రవి సాగర్, మహేష్, ప్రతాప్, కమిటీ మెంబర్లుగా గోవిందు, లక్ష్మి, సంతోష్, నాగరాజు, సత్యమ్మ, సరోజ, తదితరులు నూతన కమిటీగా ఎన్నిక కావడం జరిగింది. నూతన కమిటీకి పలు సంఘాల ఉద్యోగాలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా బోనాల పండుగ వేడుకలు..



**దేవరకద్ర జులై 1 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గద్దె గూడెం గ్రామంలో మంగళవారము ప్రజలు బోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామ దేవత అయిన పోచమ్మ దేవాలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. మహిళలు కొత్త బట్టలు ధరించి బోనపు కుండలను రంగురంగు తో అలంకారణ చేసి తలపై పెట్టుకుని డప్పు మేళాలతో ఊరేగింపుగా దేవాలయానికి వచ్చి ఐదు చుట్లు ప్రదర్శనలు చేశారు. తదుపరి అమ్మవారికి భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు తీర్చడం కోసం కోళ్లను బలిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనది

జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్

**దేవరకద్ర జులై 1 ప్రజాజ్యోతి** సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైందని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ కోరారు. మంగళవారము దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో స్థానిక ఎంపీహెచ్ఎస్ దేవరకద్ర ఉర్దూ మీడియం పాఠశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన మహమ్మద్ జాఫర్ షరీఫ్ ను ఘనంగా సన్మానం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అని ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులు సమాజంలో వివిధ రంగాల్లో ముందుకు రాణించడానికి కృషిచేసిన మహమ్మద్ జాఫర్ షరీఫ్ ఉపాధ్యాయుని అభినందించ రు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ సీఎం బైఖాన్ని బాలు యాదవ్ మండల విద్యాధికారి పి బలరాం, బాలికల పాఠశాల




కాంప్లెక్స్ హెచ్ఎం నాగేంద్రమ్మ కోయిల్ సాగర్ కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్ స్థానిక ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు సలాం ఖాన్ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై01:నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీసీ హాల్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో వరదల ప్రవాహం, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు,నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, కొత్త రేషన్ కార్డుల జారీ పై సమీక్ష జరిపారు. ప్రస్తుతం సీజన్ లో వరదల ప్రవాహ సమాచారంపై అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వరద నివారణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కృష్ణా నదీ తీర ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యల గురించి మక్తల్,మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్ల కు తగు సలహాలు,సూచనలు ఇచ్చారు.జిల్లాలోని నదుల ప్రవాహం మొదటి దశ ఎంత, ప్రమాద స్థాయి ఎంత అనే పూర్తి వివరాలను ఆయా మండలాల తహాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం మూడో దశ భూ సేకరణ పనులు ఎంత వరకు వచ్చాయని, ఇంకా




ఎన్ని ఎకరాల భూ సేకరణ చేపట్టాల్సి ఉందని అడిగారు. అధికారులు సమన్వయంతో భూ సేకరణ ను పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని తహాసిల్దార్లకు ఆమె సూచించారు. ఈ సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో రామచందర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఖాతాల్లో మాయమైన డబ్బులు రికవరీ

ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సీన్ భాష

**నాగర్ కర్నూల్ జులై 1 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎస్బిఐ బ్యాంకులో రైతులు నిరుపేద ఖాతాదారులు బ్యాంకులో వేసుకున్న డబ్బులు మాయం కావడంతో ఆందోళన చెందారు. రెండేళ్ల తర్వాత వారి ఖాతాల్లో డబ్బులు జమ కావడంతో మంగళవారం ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఖాతాదారులకు బ్యాంకు మేనేజర్ హుస్సేన్ భాష డబ్బులు అందజేశారు అండగా నిలిచిన అమరేందర్‌రెడ్డి రైతులు, పేద ప్రజల ఖాతాల్లో డబ్బులు మాయమైన విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రవాసి విభాగం కన్వీనర్ బొజ్జ అమరేందర్‌రెడ్డి వారికి మద్ధతుగా నిలిచారు. రెండేళ్ల నుండి బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడి స్థానిక బ్యాంకులోఖాతాదారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఎట్టకేలకు బ్యాంకు అధికారులు దిగొచ్చి ఖాతాల్లో డబ్బులు మాయమైన ఖాతాదారులకు డబ్బులు అందజేశారు. పలువురు ఖాతాదారులకు బ్యాంకు మేనేజరు దగ్గరుండి మిత్తితో సహా డబ్బులు అందజేశారు. ఖాతాదారులు బ్యాంకు మేనేజర్



హుస్సేన్‌బాషా, అమరేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. తమ డబ్బులు ఇకరావని ఆశలు వదులుకున్న తరుణంతో అమరేందర్‌రెడ్డి బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడి ఇప్పించడం సంతోషం ఉందని ఖాతాదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## డాక్టర్స్ సేవలు మరువలేనివి

డాక్టర్.ప్రేమ్ కుమార్.

-రోగుల పట్ల డాక్టర్లు చేసే సేవా ఎంతో విలువైనవి

-సొంత కుటుంబ సభ్యులు చెయ్యలేని సేవ డాక్టర్స్ చేస్తారు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 01:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం యాక్తపురం గ్రామం నివాసి సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్,డాక్టర్స్ డే సందర్భంగా మాట్లాడుతూ,ఇటిక్యాల పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.రాధిక ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే.శాలువ తొ సన్మానించారు.రోగుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తూ రోగులకు మానసిక ధైర్యం నింపుతూ వారి ఆరోగ్య పై డాక్టర్లు చూపుతున్న శ్రద్ధ ఎంతో అభినందనీయం అని డాక్టర్లు వారి సేవ మరిచిపోలేనివని.అలాగే రోగులు.వారి తరుపున హాస్పిటల్ వచ్చే బంధువులు డాక్టర్స్ కి సహకరించి డాక్టర్స్ నుండి మెరుగైన వైద్యం చేయించుకోవాలని. డాక్టర్స్ పట్ల దురుసుగా ప్రవర్తించడం తగదని.మనకు సేవ చేసే డాక్టర్స్ ను ప్రేమతో అభిమానించాలని నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడడం జరిగింద్ణి

## మద్దూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆటంకాలు చేయవద్దు

**ముఖ్యమంత్రి చొరవతో మద్దూరు మండలం అభివృద్ధి**

**సీఎం చొరవతో మద్దూర్ నూతన మున్సిపాలిటీకి 150 కోట్లు**

**మన ప్రాంత అభివృద్ధి కోసం ప్రతిపక్ష పార్టీలు సహకరించాలి:కాంగ్రెస్ నాయకులు**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి** జులై01: నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పట్టణ



కేంద్రంలోనీ రేనివట్ల నందు 20 కోట్లతో నూతనంగా రోడ్డు ఏర్పాటు చేయబడుతుంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధిలో భాగంగా రేనివాట్ల లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను తొలగించవలసి వస్తుంది అన్నారు.ఇల్లు కోల్పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం అలాగే ఆర్థికపరంగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా కొంత నష్టపోవాల్సి వస్తుందని దీని ఆసరా చేసుకొని ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ రాజకీయం మనుగడ కోసం అల్లర్లు సృష్టించడం సమంజసం కాదని సూచించారు. కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రేవంత్ రెడ్డి సీఎం కావడం మన అదృష్టమని ఇందులో భాగంగా మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని దీనికి విరుపాక్షాల పార్టీ నేతలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు యాసిన్, పాపిరెడ్డి, మహీమూద్, ప్రభాకర్ రెడ్డి, సాయిలు, బాబు, చంద్రప్ప, రాజు, ఓంకార్, లాలప్ప, కనకప్ప, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టుకు పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలి

- గాడి తప్పుతున్న ప్రజాపాలన
- ఉద్యమం ఉధృతం కాకముందే ప్రభుత్వం స్పందించాలి
- ఐక్య ఉద్యమాల ద్వారానే ప్రభుత్వం దిగివస్తుంది

మహబూబ్ నగర్ జూలై 1 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి జర్నలిస్టుకు 250 గజాల స్థలములో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మెట్టు కాడి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఐక్య ఉద్యమాల ద్వారా పాలకవర్గాలను మెడలు వంచే అవకాశం ఉందన్నారు. న్యాయమైన హక్కుల కోసం ఉద్యమాలు చేస్తుంటే కనీసం చర్చలు చేయకపోవడం దారుణం అన్నారు. ధర్మం నాలుగు పాదాల మీద నడవడానికి సమాజంలో మీడియా పాత్ర చాలా గొప్పదని రాజ్యాంగ ఫలాలు సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కథనాలు రాసే మీడియా పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదన్నారు. కడుపు కాలి ఆందోళన చేస్తున్న మీడియాపై అర్థరహితమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రైతు భరోసా రుణమాఫీ ఒంటి పథకాలకు లేని దరిద్ర రేఖ దిగువననే అంశం మీడియా విషయంలోనే ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. యూనియన్లకు అతీతంగా జరుగుతున్న ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. చీలిపోతే పడిపోతాం కలిసి ఉంటే ఎంతటి నియంత ప్రభుత్వాలైనా దిగివస్తాయన్నారు. బీసీ సమాజ్ జర్నలిస్టులకు అండగా ఉంటుంది అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటులో భాగమైన జర్నలిస్టులను విస్మరించరాదన్నారు. ప్రజా సంక్షేమ పథకాలలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి న్యాయం చేయాలని ఆయన అన్నారు. హెల్త్ కార్డులు, పెన్షన్స్ సౌకర్యం, రైల్వే రాయితీలు కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకోవాలన్నారు. సమస్యలు



పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మిస్తామన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం కోసం జర్నలిస్టులో ఉద్యమంలో పాల్గొన్న విషయం గుర్తు చేశారు. యాజమాన్యం ఒత్తిడి చేసిన వెనకాడకుండా కేసులకు బెదరకుండా ఆందోళనలు చేసిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు నియంతృత్వం మాదిరిగా వ్యవహరిస్తుందన్నారు. గత పాలకులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని విలేకరులకు 150 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వగా, ఏడాదిన్నర నుండి పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతమంది జర్నలిస్టులకు ఇండ్లు ఇచ్చిందని ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ మహబూబ్ నగర్ నియోజకవర్గంలో కేటీయించిన 3500 ఇండ్లు దారిద్ర రేఖ దిగువన కోస్తాయా అని ప్రశ్నించారు. మహబూబ్ నగర్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చేస్తున్న రిలే దీక్షలు రాష్ట్రవ్యాప్తంగా ఎగబాకకముందే సమస్య పరిష్కారం చేసి జర్నలిస్టుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో , నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఉమామహేశ్వరరావు, మూయిజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొహమ్మద్ రఫీ, జిల్లా కార్యదర్శి గోపాల్, మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, నవతెలంగాణ ప్రతినిధి పరిపూర్ణం, రమాకాంత్ రెడ్డి, శివ,రామకృష్ణ, ఆనంద్ , రవి, రఘు, ప్రవీణ్, అనిల్, అఫ్రోజ్, ఆలీం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సౌకర్యం కల్పించాలని జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై01:** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ కాలనీవాసులు మున్సిపాలిటీ కేంద్రంలో జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మా కాలనీకి కనీస మట్టి రోడ్డు కూడా లేదని, వర్షాకాలంలో చినుకు పడితే చిత్తడిగా మారుతుందని అలాగే చిన్న బాబు కూడా ప్రవహిస్తుందని తమ ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ శాఖ అధికారులు ప్రత్యేక చొరవతో కనీసం మట్టి రోడ్డునైన పకడ్బందీ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బుడగ శ్రీనివాసులు,మద్దూరు పట్టణ యువకులు సాయిలు, భరత్, వెంకటేశ్వర్ రెడ్డి, బాలచందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు**



**కల్వకుర్తి, జులై 1 (ప్రజా జ్యోతి)** భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తల్లోజు ఆచారి. హైద్రాబాద్ లోని వారి నివాసంలో మంగళవారం కలిసి 77 వ జన్మదిన వేడుకలు జరిపారు. ముందుగా వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి, తెలుగు జాతికి గర్వకారణం అయినా ఆయన భారత రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా, కేంద్ర మంత్రిగా పని చేసి, భారత దేశ ఉప రాష్ట్రపతి గా పని చేసిన ఘనత ఆయన సొంతం అని చెప్పవచ్చు. వారి వెంట బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి, బిజెపి సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, బిజెపి జిల్లా ఎన్నికల కో కన్వీనర్ బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కొమ్మగోని శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్ల రాజ వర్ధన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి తదితరులు వారి వెంట ఉన్నారు..

# బాల కార్మికుల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించండి

- బాలల భవిష్యత్ కోసం అధికారులు కృషి చేయాలి
- బాల కార్మికులను వెంటనే గుర్తించి రక్షించాలి
- ఆపరేషన్ ముస్కాన్-11ను విజయవంతం చేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జులై 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఆపరేషన్ ముస్కాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జులై మాసంలో నిర్వహించే ప్రత్యేక ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. ఆపరేషన్ ముస్కాన్-11ను నాగర్ కర్నూల్ జిల్లాలో విజయవంతం చేయాలని, బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జూలై 1నుంచి 31వరకు ఆపరేషన్ ముస్కాన్ను అన్ని శాఖల అధి కారుల సమన్వయంతోనిర్వహించాలన్నారు. ప్రతి అధికారి పక్కా ప్రణాళిక రూపొందించుకొని బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేలా కృషి చేయాలన్నారు. బాలకార్మికులు కనిపిస్తే 1098కు వెంటనే సమాచారం అందించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న వారికి చట్ట ప్రకారం శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. .బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. బాలల పరిరక్షణ, సర్వతో ముఖాభివృద్ధికి అధికారులు తమ తోడ్పాటును



అందించాలని కలెక్టర్ తెలిపారు. తప్పిపోయిన పిల్లందరినీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా ఉపాధి అవకాశాల నిమిత్తం వృత్తి కోర్సులలో శిక్షణకై సన్నద్ధులను చేయాలని కలెక్టర్ సూచించారు. మతిస్థిమితం లోపం ఉన్న వారిని పునరావాస కేంద్రాలలో ఆశ్రయం కల్పించి మానసిక వైద్యుల ద్వారా పరీక్షలను నిర్వహించి వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు. బాల బాలికలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమనే విషయాన్ని యాజమానులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ లో 30 మందిని, ముస్కాన్ కార్యక్రమంలో 24 మంది పిల్లలను పనుల నుండి విముక్తి కల్పించి, కేసులను నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్ , సంక్షేమ శాఖ అధికారి ని రాజేశ్వరి, లేబర్ అధికారి, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

- అధికారులు గురుకులాల సందర్శనను తప్పనిసరి
- గురుకులాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- ప్రజావాణి, సీఎం దరఖాస్తులకు వారం రోజుల్లో పరిష్కారం ఇవ్వాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జూలై 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు ,జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై జిల్లా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాల పురోగతి, అమలులో ఉన్న అడ్డంకులు, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా చర్చ జరిగింది. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, లక్ష్యాలను నిర్దిష్టంగా చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకత, వేగవంతమైన అమలు మీద దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనీ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సమయపాలన పాటించని అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని, తను ఆకస్మికంగా కార్యాలయాన్ని సందర్శించేటప్పుడు సిబ్బంది అందుబాటులో లేకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి శాఖకు సంబంధించిన పురోగతిపై విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా సమావేశాలకు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తిస్థాయి పురోగతి వివరాలతో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచేందుకు, శాఖల పనితీరును సమీక్షించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. అధికారులన్నీ సమర్థవంతంగా పనిచేయాలని, లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల నుండి కలెక్టర్ అనుమతికై వచ్చే ప్రతి శాఖల అధికారులను ఆదేశించారు. ఈ- ఆఫీస్‌పై వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు వారికి కేటాయించిన గురుకులాలను తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల దృష్ట్యా, ప్రతి అధికారి వారానికి కనీసం ఒక్కసారి ఆయా గురుకులాలను సందర్శించాల్సిందిగా సూచించారు. విద్యార్థుల అవసరాలను నేరుగా తెలుసుకుని, అవసరమైన వనరులు, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గురుకులాల్లో బోధనాపద్ధతులు, వసతి, ఆహారం, ఆరోగ్య అంశాలపై సమీక్ష జరిపి, సమస్యలను పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురుకులాల సందర్శన సమయంలో అధికారులు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదా లేదా అన్న విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలి. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన, రుచికరమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. భోజన నాణ్యతపై తరచూ సమీక్షలు జరిపి, అవసరమైతే వెంటనే మార్పులు చేయాలన్నారు. నాణ్యమైన భోజనం విద్యార్థుల ఆరోగ్యం, అభ్యాసంపై ప్రభావం చూపుతుందన్న విషయాన్ని గుర్తుంచుకుని, అందులో ఎలాంటి అలసత్వం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా మరియు ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తును వారం రోజుల్లోపే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా ఉన్న దరఖాస్తులకు వెంటనే పరిష్కారం ఇవ్వాలని ఆయన సూచించారు. పరిష్కారం సాధ్యపడని దరఖాస్తుల విషయంలో తగిన కారణాలను స్పష్టంగా తెలుపుతూ, సంబంధిత నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను ప్రాధాన్యతతో తీసుకుని, బాధ్యతతో స్పందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పెండింగులో ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరగకుండా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు . నాగర్ కర్నూలు జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబెట్టే విధంగా అధికారులు కృషి చేయాలని, తాము చేస్తున్న ప్రతి పని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలనే దృక్పథంతో ఉండాలని, కృత నిశ్చయంతో ముందుకు సాగాలని, అభివృద్ధే లక్ష్యంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల సదనాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జులై01:**నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో గల బాల సదనాన్ని మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. సదనంలో మొత్తం ఎంత మంది చిన్నారులు ఉన్నారని అక్కడి సిబ్బందిని ఆమె అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల స్టడీ అవర్ ను పర్యవేక్షించారు. ఎవరెవరు ఏ ఏ తరగతిలో చదువు తున్నారని చిన్నారులను అడిగి, వారి బోధనా పటిమను పరిశీలించారు. ఓ చిన్నారి వేసిన యోగాసనాలను ఆమె అభినందించారు. అందరూ బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే సదనం లోని వంట గదిని పరిశీలించిన కలెక్టర్ మెను ప్రకారం భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల సంరక్షణ లో నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దన్నారు.సదనం లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు.

## వందేళ్ల పోరాటం పెదలకోసమే

**కమ్యూనిస్టులు లేని ప్రాంతాల్లో ఉన్నోళ్లదే రాజ్యం సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేదం బీసిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు.**




**ఇటిక్యాల జులై 1(ప్రజాజ్యోతి)**ఇటిక్యాల మండలం సాతర్ల,జింకలపల్లి గ్రామంలో మంగళవారం సి పి ఐ పార్టీ శ్రేణులతో మద్దతు దారులతో సమావేశం నిర్వహించారు నిరంతరం సామాన్య ప్రజల గురించి ఆలోచించి పోరాటాలు చేస్తున్న పార్టీ భారత దేశంలో సిపిఐ పార్టీ మాత్రమేనని ఈ వందేళ్ల పోరాటంలో ఎన్నో విజయాల త్యాగాల చరిత్ర సిపిఐ కి మాత్రమే ఉందనే చారిత్రక వాస్తవాన్ని ప్రజలు తెలుసుకొని ఎర్రజెండాలో చేరినప్పుడే మేలు జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు ,మంగళవారం నాడు జింకలపల్లి అప్పన్న అధ్యక్షతన జరిగిన ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల సిపిఐ మహాసభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భగా ఆంజనేయులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపిఐ) 1925నుండి నేటివరకు వందేళ్ళుగా పెదాల జీవితాల్లో వెలుగులు నింపాలని పోరాడిందని, కమ్యూనిస్టులు లేని గ్రామాల్లో ప్రాంతాల్లో ఉన్నోళ్లదే రాజ్యమని అందుకే ప్రతి ఊరిలో ఎర్రజెండా పార్టీలు ఉండాలని అభిప్రాయపడ్డారు . ప్రతి ఒక్కరూ గ్రామాల్లో మండలాల్లో పార్టీ సభ్యత్వం తీసుకొని కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకోసం పోరాడాలని పిలుపిచ్చారు, ఈనెల 23వ, 24వ తేదీన జరిగే సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు అనంతరం సిపిఐ మండలాల కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది ఎర్రవల్లి మండల సిపిఐ కార్యదర్శి గా శివకుమార్, సహాయ కార్యదర్శులుగా జయరాం, కుర్మాన్న, పర్వరము,కమిటీ సభ్యులుగా 7మందిని ఎన్నుకున్నారుఇటిక్యాల మండల కార్యదర్శిగా బి అశన్న, కార్యవర్గ సభ్యులు గా లోకేష్, వెంకటేష్, బొజ్జయ్యలను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశన్న,సిపిఐ జిల్లా సమితి సభ్యులు రంగన్న, ఆయులన్న నాయుడు, పరుష రాముడు, శివ, యాదగిరి, మరో 30మంది సభ్యులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ గా డి.మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్ జూలై 1 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** స్పెషల్ కలెక్టర్(భూ సేకరణ) గా పని చేస్తున్న డి.మధుసూదన్ నాయక్ అదనపు కలెక్టర్ రెవెన్యూ(ఎఫ్ ఏ సీ) గా మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. జూన్ 30 న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్.మోహన్ రావు పదవీ విరమణ పొందారు. అదే విధంగా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా డి.సెక్షన్ సూపరింటెండెంట్ జె.సువర్ణ రాజ్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. పరిపాలన అధికారి శంకర్ జూన్ 30 న పదవీ విరమణ పొందారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే కలెక్టర్ కార్యాలయం సెక్షన్ సూపరింటెండెంట్ లు, సిబ్బందితో సమావేశం నిర్వహించి పెండింగ్ ఫైళ్ల వివరాలను విభాగాల వారీగా సమీక్షించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.